https://epaper.manasamajam.com Contact No. 9989788438, 9505285656

# మన సమాజం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

Truth towards the Society

చైర్మెన్ : పార్వతి సురేష్ కుమార్ ఎడిటర్ : పార్వతి రాజేష్ కుమార్

సంపుటి : 01 సంచిక : 337 సోమవారం 23-2-2026 పేజీలు : 4

రిపోర్టర్స్ కావలెను

మన సమాజం
Truth towards the Society

మన సమాజం తెలుగు డిజిటల్ దినపత్రికలో
నిఖార్సైన జర్నలిస్టుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు, కథనాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలని కోరుకుంటున్నారా?
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలల్లో పనిచేసేందుకు విలేఖరులు కావలెను...
మీ కలాలకు పదును పెట్టండి.
సంప్రదించవలసిన నెంబర్లు
9989788438, 9505485656.

# కాళేశ్వరాన్ని గాలికి వదిలేయం..

## అది ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రాజెక్టు.. వినియోగంలోకి తెస్తాం

**పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నింటినీ రెండేళ్లలో పూర్తి చేస్తాం**

**గత సర్కారు కాళేశ్వరానికే రూ.1.02 లక్షల కోట్లు ఖర్చు చేసింది**

**మిగతా ప్రాజెక్టుల్ని నిర్లక్ష్యం చేయడంతో భూసేకరణకు ఇబ్బందులు**

**6వేల కోట్లతో మొదలెట్టిన దేవాదుల 18,500 కోట్లకు చేరింది**

**గోదావరి జలాల వివాదం రాజకీయ రంగు పులుముకుంది**

**పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటే ఈ వివాదం వచ్చేదికాదు**

**కృష్ణా జలాలపై మేము ఏపీకి సహకరిస్తున్నామనేది పచ్చి అబద్ధం**

**బీఆర్ఎస్ నేతలూ శాసనసభకు రండి.. అన్ని అంశాలపై చర్చిద్దాం**

**2027 డిసెంబరు నాటికి దేవాదుల నిర్మాణం పూర్తి కావాలి**

**దేవాదులపై సమీక్ష.. మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, ఫిబ్రవరి 22**
రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ వచ్చే రెండేళ్లలో పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుకే రూ.1.02 లక్షల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. నిధులన్నీ ఆ ఒక్క ప్రాజెక్టుకే ఖర్చు చేసి, మిగతా ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడంతో ప్రస్తుతం భూసేకర ణకు నిధులు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాళేశ్వ రం ప్రాజెక్టును గాలికి వదిలేయ బోమని, అది ప్రజల సొమ్ముతో నిర్మించినదని అన్నారు. దానిని వినియోగంలోకి తెస్తామని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీ పైన కుంగిందని, లోపలి భాగంలో ఏం జరిగిందో అంచనా వేయటానికి సాంకేతిక బృందాలు ప్రయత్నిసు_్తన్నాయని పేర్కొన్నారు. ఏ బ్యారేజీనీ వృథాగా ఉంచబోమన్నారు. ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన ముఖ్య మంత్రి.. ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలంలోని దేవాదుల ప్రాజెక్టును మంత్రులు ఉత్తమ్‌కు మార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివా సరెడ్డి, సీతక్కతో కలిసి సందర్శించారు. నేరుగా దేవాదుల ఇన్‌టేక్‌వెల్ వద్దకు వెళ్లి.. గోదావరి జలాల ప్రవాహాన్ని పరిశీలించారు. అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గోదావరి జలాల వివాదం రాజక ీయ రంగు పులుముకుందని, గత పదేళ్ల పాలనలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఈ వివాదమే ఉండేది కాదన్నారు.

మిగతా 2లో...





# దేవ్‌జీ లొంగుబాటు!

**- మావోయిస్టు అగ్రనేతతో**

**పాటు మల్లా రాజిరెడ్డి సహా 25 మంది కూడా..**

**హైదరాబాద్, ఫిబ్రవరి 22**
మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. రాష్ట్ర కమిటీ సభ్యుడైన నర్సింహారెడ్డితో పాటు మొత్తం 25 మంది ప్రత్యేక ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ లొంగుబాటును రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి నిర్ధారించారు. దేవ్‌జీతో పాటు మరికొందరు మావోయిస్టులు తెలంగాణ పోలీసులకు లొంగిపో యారని ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం కూడా చెప్పారు. మావోయిస్టు పార్టీకి చెందిన కేంద్ర, రాష్ట్ర కమిటీల్లో తెలంగాణ వ్యక్తులు 15 మంది ఉన్నారని.. వారంతా లొంగిపోవాలని ఇటీవల రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి సూచించారు. వాస్తవానికి మల్లోజుల లొంగుబాటు తర్వాత వరసగా వివిధ స్థాయిల్లో ఉన్న మావోయిస్టు క్యాడర్ లొంగుబాటుకు తెలంగాణను వేదికగా చేసుకున్నారు. ఇదే క్రమంలో గత కొన్నాళు _గా కరీంనగర్‌కు చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, రాజిరెడ్డిల లొంగు బాటుకు సానుకూల వాతావరణం కల్పించాలని ప్రజాసంఘాల నేతలు, మేధావులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇటీవల ఆపరేషన్ కర్రెగుట్టల పేరిట వేలాది సాయుధ బలగాలను రంగంలో దింపి కేంద్రం మరోసారి మావోయిస్టుల మీద తీవ్ర ఒత్తిడి తెచ్చింది. దీంతో ప్రాణహాని లేకుండా చూస్తే లొంగిపోవడానికి సిద్ధంగా ఉన్నామనే సంకేతాలు దేవ్‌జీ తదితరుల నుంచి వచ్చినట్లు తెలుస్తోంది.

మిగతా 2లో...

## బీసీలకు 80శాతం సబ్సిడీతో

# 20లక్షల రుణమివ్వాలి

**ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్**



**బర్కత్‌పుర, ఫిబ్రవరి 22**
బీసీ కార్పొరేషన్ ద్వారా ఒక్కో బీసీ కుటుంబానికి 80శాతం సబ్సిడీతో రూ.20లక్షల రుణాలు ఇవ్వాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 23న జరిగే క్యాబినెట్ సమావేశంలో రుణాలపై నిర్ణయం తీసుకోవాలని, వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్నారు. బీసీ కార్పొరేషన్‌కు రూ.13 వేల కోట్లు, 21 బీసీ కులాల ఫెడరేషన్లకు రూ.8 వేల కోట్లు కేటాయించాలన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు రూ.8,500 కోట్లు తక్షణమే విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్‌కుమార్ అధ్యక్షతన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పగిళ్ల సతీష్ సమన్వయంతో కోర్‌కమిటీ సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా కృష్ణయ్య హాజరై ప్రసంగించారు. వచ్చే బడ్జెట్‌లో బీసీల సంక్షేమం కోసం రూ.25 వేల కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.

# రాంచందర్‌రావు అరెస్టు

**ఇంటి వద్దే ఆయన్ను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఈటల, ఏలేటి గృహ నిర్బంధం**

**కాంగ్రెస్, మజ్లిస్‌పై రాంచందర్‌రావు ఆగ్రహం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 22**
కామారెడ్డిలో కాంగ్రెస్, బీజేపీ మధ్య ఘర్షణ వాతావరణం.. బాన్సువాడలో రెండు వర్గాల మధ్య హింసాత్మక ఘటనలు చెలరేగిన నేపథ్యంలో ఆదివారం చలో కామారెడ్డి, బాన్సువాడకు బీజేపీ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో ఆయా ప్రాంతాలకు వెళ్లేందుకు యత్నించిన పలువురు పార్టీ నేతలను పోలీసులు అరెస్టు చేశారు. మరి కొందరిని గృహ నిర్బంధం చేశారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డితో పాటు బాన్సువాడలో పలు కుటుంబాలను పరామర్శించేందుకు బయలుదేరిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావును తార్నాకలోని నివాసం వద్ద పోలీసులు అరెస్టు చేసి బొల్లారం ఠాణాకు తరలించారు. దీంతో ఆయన్ను విడుదల చేయాలని బీజేపీ కార్యకర్తలు పోలీసు స్టేషన్ ముందు ధర్నా చేశారు. మరోవైపు, కామారెడ్డికి బయలుదేరిన ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ మల్క కొమరయ్యలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు మురళీధర్ గౌడ్ పోలీసుల కన్నుగప్పి కామారెడ్డికి రావడంతో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు.

# అభివృద్ధి పరుగు..

**ప్రజలందరికీ సంక్షేమం అందిస్తున్నాం: సీఎం**

**గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి**

**ప్రజారాజధాని అమరావతినీ పూర్తిచేసి రాష్ట్ర ప్రజలకు కానుకగా ఇస్తాం**

**కేంద్ర, రాష్ట్రాలు చేసే మంచిని గ్రామీణ డాక్ సేవకులే జనంలోకి తీసుకెళ్లాలి**

**తపాలా సేవలకు సాటి లేదు**

**గుంటూరు సమ్మేళనంలో సీఎం చంద్రబాబు**



**గుంటూరు, ఫిబ్రవరి 22**
సంక్షేమాన్ని రాష్ట్ర ప్రజలందరికీ అందిస్తున్నామని.. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రజలకు అందే సంక్షేమంలో 33 శాతం తపాలా శాఖ ద్వారానే అందుతున్నట్లు చెబుతున్నారని.. ఈ నిజాలన్నీ జనాలకు తెలియాల్సి ఉందని చెప్పారు. కేంద్ర, రాష్ట్రాలు చేసే మంచిని గ్రామీణ డాక్ సేవక్ (గ్రామీణ తపాలా సేవకులు-జీడీఎ?స)లే వారికి చేర్చాలన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనలో వారు భాగం కావాలని పిలుపిచ్చారు. ఆదివారం గుంటూరు శివారులో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనానికి సీఎం, కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చంద్రబాబు మాట్లాడుతూ.. టెక్నాలజీ ఎంత పెరిగినా.. ఎన్ని ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినా జీడీఎస్‌లను మించి ఎవరూ నిర్వర్తించలేరని స్పష్టంచేశారు. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్‌సిక్స్ హామీలు సూపర్ సక్సెస్ అయ్యాయంటే అందుకు కారణం వారేనన్నారు. తపాలా సేవలకు ప్రత్యామ్నాయం లేదని తేల్చిచెప్పారు. గత ప్రభుత్వ పెద్దలు పోలవరం ప్రాజెక్టును గోదావరిలో కలిపేశారని.. కానీ తాము 2027 గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేసి జాతికి కానుకగా ఇస్తామన్నారు. 'దేవతల రాజధాని అమరావతిని శ్మశానమన్నారు. కానీ నేడది ప్రజా రాజధాని. దానిని పూర్తిచేసి రాష్ట్ర ప్రజలకు కానుకగా ఇస్తాం! కేంద్ర సహకారంతో విశాఖ స్టీల్‌ను లాభాల బాటలో పెట్టాం' అని తెలిపారు. జీడీఎస్ ఉద్యోగులకు ప్రత్యేక డ్రెస్‌కోడ్ ఇచ్చి, ప్రత్యేక గౌరవం కల్పించేందుకు సింధియా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. 'ఎన్ని యంత్రాలు వచ్చినా, కృత్రిమ మేధ ఎంత వచ్చినా.. మానవీయ స్ఫూర్తితో పనిచేయడం సమర్థులైన జీడీఎ?సలకే సాధ్యం. వారికి విద్యుత్ సైకిళ్లు ఇవ్వాలని సింధియా యోచించడం హర్షణీయం. ఏపీ నుంచే దానిని ప్రారంభించాలని.. రాష్ట్రంలోని 17 వేల మందికి విద్యుత్ సైకిళ్లు ఇవ్వాలని కోరుతున్నాను' అని తెలిపారు. 'ఈ సభలో జీడీఎస్‌లను చూస్తుంటే పాత రోజులు గుర్తొస్తున్నాయి. మేం చదువుకునే రోజుల్లో పోస్టుమ్యాన్‌పైనే ఆధారపడేవాళ్లం.. ఎప్పుడు లెటర్ వస్తుందా.. మనీ ఆర్డర్ వస్తుందా అని ఎదురుచూసేవాళ్లం. ఇప్పుడు ప్రతిచేతిలో మొబైల్ సేవలు అందుబాటులో ఉన్నాయి. అయినా తపాలా శాఖకు ప్రత్యామ్నాయం లేదు' అని సీఎం చెప్పారు. రాష్ట్రంలో 9,100 పోస్టాఫీసుల్లో 17 వేల మంది జీడీఎస్‌లు సేవలు అందిస్తున్నారని తెలిపారు. 'ప్రపంచం గర్వించదగ్గ స్థాయిలో ఢిల్లీలో ఏఐ సదస్సు జరిగింది. 80 దేశాలు పాల్గొన్నాయి. వ్యవసా యం, ఆరోగ్యం, పాడి పరిశ్రమర ంగంలో మనం చేస్తున్న ఏఐ అన్వయంపై ఆ దేశాలు ఆశ్చర్యపోయాయి. అలాంటి కార్యక్రమం వద్ద దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేలా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన చేయడం సరికాదు' అని చంద్రబాబు అన్నారు.

మిగతా 2లో...

# అఫ్ఘానిస్థాన్‌లో పాక్ వైమానిక దాడులు

**తెహ్రీక్ ఏ తాలిబాన్, ఐఎస్ స్థావరాలపై బాంబులు**

**70 మంది ఉగ్రవాదుల హతం: పాక్**



**ఇస్లామాబాద్/కాబూల్, ఫిబ్రవరి 22:**
అఫ్ఘానిస్థాన్‌పై పాకిస్థాన్ మరోసారి వైమానిక దాడులు చేసింది. శనివారం అర్ధరాత్రి అఫ్ఘానిస్థాన్‌లోని నంగర్‌హర్, పక్తిక ప్రావిన్సుల్లో తెహ్రీక్ ఏ తాలిబాన్ పాకిస్థాన్(టీటీపీ), ఇస్లామిక్ స్టేట్- ఖొరాసన్ ప్రావిన్స్(ఐఎ?సకేపీ) ఉగ్రవాద సంస్థల స్థావరాలే లక్ష్యంగా ఏడు చోట్ల దాడులు చేసినట్లు పాకిస్థాన్ సైన్యం ఆదివారం ప్రకటించింది. ఇటీవల తమ దేశంలోని ఇస్లామాబాద్, బజౌర్, బన్నులలో జరిగిన ఆత్మాహుతి దాడులకు సూత్రధారులైన టీటీపీ, ఐఎ?సకేపీ నేతలను మట్టుబెట్టేందుకు లక్షిత దాడులు చేసినట్లు వెల్లడించింది. ఈ దాడుల్లో 70 మంది ఉగ్రవాదులు మరణంచినట్లు పాక్ మంత్రి తలాల్ చౌధరి తెలిపారు. అఫ్ఘానిస్థాన్ ఉగ్రవాదులకు అడ్డాగా మారిందని ఆరోపించారు. అయితే, పాక్ దాడుల్లో సాధారణ పౌరులే మరణించారని అఫ్ఘానిస్థాన్ ప్రభుత్వం ఆరోపించింది. నంగర్‌హర్ ప్రావిన్సులోని బిహ్సుద్ జిల్లా గిర్దికాస్ గ్రామంలో పాక్ వైమానిక దళం జరిపిన దాడిలో ఒకే కుటుంబానికి చెందిన 18 మంది మరణించారు. తన కుటుంబంలోని 23 మందిలో ఐదుగురే మిగిలారని షహబుద్దీన్ అనే వ్యక్తి కన్నీరుమున్నీరుగా విలపించాడు. పాక్ దాడులను అఫ్ఘానిస్థాన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. సరైన సమయంలో సరైన రీతిలో పాక్‌కు బదులిస్తామని తాలిబాన్ ప్రభుత్వ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ ఆదివారం హెచ్చరించారు.

# కాళేశ్వరాన్ని గాలికి వదిలేయం

**అది ప్రజల సొమ్ముతో నిర్మించిన ప్రాజెక్టు.. వినియోగంలోకి తెస్తాం**
**పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నింటినీ రెండేళ్లలో పూర్తి చేస్తాం**
**గత సర్కారు కాళేశ్వరానికే రూ.1.02 లక్షల కోట్లు ఖర్చు చేసింది**
**మిగతా ప్రాజెక్టుల్ని నిర్లక్ష్యం చేయడంతో భూసేకరణకు ఇబ్బందులు**
**6వేల కోట్లతో మొదలెట్టిన దేవాదుల 18,500 కోట్లకు చేరింది**
**గోదావరి జలాల వివాదం రాజకీయ రంగు పులుముకుంది**
**పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటే ఈ వివాదం వచ్చేదికాదు**
**కృష్ణా జలాలపై మేము ఏపీకి సహకరిస్తున్నామనేది పచ్చి అబద్ధం**
**బీఆర్ఎస్ నేతలూ శాసనసభకు రండి.. అన్ని అంశాలపై చర్చిద్దాం**
**2027 డిసెంబరు నాటికి దేవాదుల నిర్మాణం పూర్తి కావాలి**
**దేవాదులపై సమీక్ష.. మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి**

**వరంగల్/హైదరాబాద్, ఫిబ్రవరి 22**

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ వచ్చే రెండేళ్లలో పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టుకే రూ.1.02 లక్షల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. నిధులన్నీ ఆ ఒక్క ప్రాజెక్టుకే ఖర్చు చేసి, మిగతా ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడంతో ప్రస్తుతం భూసేకరణకు నిధులు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును గాలికి వదిలేయబోమని, అది ప్రజల సొమ్ముతో నిర్మించినదని అన్నారు. దానిని వినియోగంలోకి తెస్తామని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీ పైన కుంగిందని, లోపలి భాగంలో ఏం జరిగిందో అంచనా వేయటానికి సాంకేతిక బృందాలు ప్రయత్నిస్తున్నాయని పేర్కొన్నారు. ఏ బ్యారేజీనీ వృథాగా ఉంచబోమన్నారు. ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి.. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని దేవాదుల ప్రాజెక్టును మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్కతో కలిసి సందర్శించారు. నేరుగా దేవాదుల ఇన్‌టేక్‌వెల్ వద్దకు వెళ్లి.. గోదావరి జలాల ప్రవాహాన్ని పరిశీలించారు. అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గోదావరి జలాల వివాదం రాజకీయ రంగు పులుముకుందని, గత పదేళ్ల పాలనలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఈ వివాదమే ఉండేది కాదన్నారు. రాష్ట్రంపై రూ.8.11 లక్షల కోట్ల అప్పుల భారం ఉండడంతో.. సాగునీటి ప్రాజెక్టులు 70-80 శాతం పూర్తయినా పెండింగ్ పనులు పూర్తి చేసుకునేందుకు నిధుల కొరత ఉందని చెప్పారు. అయినా.. ఆర్థిక పరిస్థితులను అధిగమించి రాబోయే రెండేళ్లలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందన్నారు. 2001లో అప్పటి సీఎం చంద్రబాబునాయుడు రూ.6 వేల కోట్లతో చేపట్టిన దేవాదుల ప్రాజెక్టుకు ఇప్పటికి రూ.14,500 కోట్లు ఖర్చు పెట్టామని తెలిపారు. అయినా.. ఈ అంచనాలను రూ.18,500 కోట్లకు పెంచాల్సిందిగా అధికారులు సూచిస్తున్నారని, ఇక్కడితోనైనా దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాలని నిర్ణయించామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును గత ప్రభుత్వం మహాద్భుతంగా చూపించిందని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఆ ప్రాజెక్టు నుంచి చుక్కనీరు కూడా ఎత్తిపోయకపోయినా దేశంలో అత్యధికంగా వరిసాగు చేసిన రాష్ట్రంగా తెలంగాణ మొదటి స్థానంలో ఉందన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను, పంపుహౌసులను ఏ ఉద్దేశంతో కట్టారో.. ఆ నీళ్లు, నిధులు ఎక్కడికి పోయాయో తాను విమర్శ చేయదలుచుకోలేదన్నారు. అయితే గోదావరి జలాలే కాకుండా కృష్ణా జలాలపైనా అనేక అపోహలు కల్పిస్తున్నారని విమర్శించారు. పక్క రాష్ట్రానికి నీటిని తరలించడానికి తాము సహకరిస్తున్నామంటున్నారని తప్పుబట్టారు. "కృష్ణా జలాలపై పూర్తి స్థాయి చర్చ శాసనసభలోనే చేపట్టాం. బహిరంగ సభలు పెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలివ్వడం వద్దు. ఉమ్మడి రాష్ట్రంలో ఏం జరిగింది? తెలంగాణ వచ్చిన తరువాత కేసీఆర్ హయాంలో హరీశ్‌రావు సాగునీటి మంత్రిగా ఉన్నప్పుడు ఏం జరిగింది? రెండేళ్లుగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ఏం జరిగిందో చర్చించేందుకు అసెంబ్లీకి ఆహ్వానిస్తున్నాం. కృష్ణా జలాలకు సంబంధించిన అంశాలపై మొన్నటి శాసనసభలో వివరణ ఇచ్చాం. అయినా మీ తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి మాపై ఆరోపణలు చేయడం సబబు కాదు. మీరు తప్పు చేశారా? లేదా? అన్నది ప్రజలు గుర్తించారు.. శిక్షించారు" అని రేవంత్ అన్నారు.

**అసెంబ్లీలోనే చర్చ చేద్దాం..**

"గోదావరి జలాలపై శాసనసభలో కూర్చుని చర్చ చేద్దాం. మేం ఏదైనా సవరించుకోవాల్సి ఉంటే అందుకు ఎలాంటి అభ్యంతరం లేదు. పక్క రాష్ట్రానికి నీళ్లు తీసుకెళ్లడానికి మా ప్రభుత్వమే సహకరిస్తోందని ఆరోపిస్తున్నారు. ప్రజా జీవితంలో ఉండి తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచిన వారు.. ఎవరైనా ఆ పని చేస్తారా? ఏపీ నుంచి వలస వచ్చి ఇక్కడ సెటిలైన వ్యక్తులైనా సహకరిస్తారా? ఇలాంటి చౌకబారు ఆరోపణలతో ప్రయోజనం ఉండదు" అని రేవంత్ అన్నారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడి.. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి పౌరుడికి తాగు నీరు అందించటమే లక్ష్యమని ప్రకటించారు. మేడారం జాతరను దక్షిణాది కుంభమేళాగా నిర్వహించుకున్నామని, చిన్నచిన్న సమస్యలున్నా సరి చేసుకున్నామని తెలిపారు. భక్తులు నిరంతరం దర్శించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని, బడ్జెట్ సమావేశాల తరువాత మేడారం వస్తానని అన్నారు. కేసీఆర్ తెలంగాణ సమాజానికి ఉపయోగపడే మంచి పుస్తకాలు చదవాలని, చిన జీయర్‌స్వామి సూక్తులు, మంచి ప్రవచనాలు వినాలని సీఎం రేవంత్ సూచించారు. అంతే తప్ప ప్రజలపై విషం కక్కవద్దన్నారు. తమ వారసత్వ ఆస్తిని ఎవరో కొల్లగొట్టారన్నట్లుగా కడుపులో బాధ పెట్టుకుంటే ఆరోగ్యం దెబ్బ తింటుందని వ్యాఖ్యానించారు. దేవాదుల ప్రాజెక్టుకు భూసేకరణ కోసం జూన్ 2లోపు రూ.600 కోట్లు మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఆదివారం ఈ ప్రాజెక్టును సందర్శించిన అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా.. సమ్మక్క బ్యారేజీ ఎంత దూరంలో ఉందని, అక్కడ నిల్వ చేస్తే ఇక్కడి వరకు ఎన్ని టీఎంసీల నీరు నిల్వ ఉంటుందని ఇంజనీరింగ్ అధికారులను అడిగారు. రూ.2,121 కోట్లతో బ్యారేజీ పూర్తి చేశామని, 6.94 టీఎంసీల నీరు బ్యారేజీలో నిల్వ ఉంటుందని, 300 రోజులు 60 టీఎంసీల వరకు నీటిని లిఫ్టు చేసుకునే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.

# అభివృద్ధి పరుగు..

**ప్రజలందరికీ సంక్షేమం అందిస్తున్నాం: సీఎం**
**గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి**
**ప్రజారాజధాని అమరావతిని పూర్తిచేసి రాష్ట్ర ప్రజలకు కానుకగా ఇస్తాం**
**కేంద్ర, రాష్ట్రాలు చేసే మంచిని గ్రామీణ డాక్ సేవకులే జనంలోకి తీసుకెళ్లాలి**
**తపాలా సేవలకు సాటి లేదు**
**గుంటూరు సమ్మేళనంలో సీఎం చంద్రబాబు**



**గుంటూరు, ఫిబ్రవరి 22**

సంక్షేమాన్ని రాష్ట్ర ప్రజలందరికీ అందిస్తున్నామని.. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రజలకు అందే సంక్షేమంలో 33 శాతం తపాలా శాఖ ద్వారానే అందుతున్నట్లు చెబుతున్నారని.. ఈ నిజాలన్నీ జనాలకు తెలియాల్సి ఉందని చెప్పారు. కేంద్ర, రాష్ట్రాలు చేసే మంచిని గ్రామీణ డాక్ సేవక్ (గ్రామీణ తపాలా సేవకులు- జీడీఎ?స)లే వారికి చేర్చాలన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర- 2047 లక్ష్య సాధనలో వారు భాగం కావాలని పిలుపిచ్చారు. ఆదివారం గుంటూరు శివారులో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామీణ డాక్ సేవక్ సమ్మేళనానికి సీఎం, కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చంద్రబాబు మాట్లాడుతూ.. టెక్నాలజీ ఎంత పెరిగినా.. ఎన్ని ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినా జీడీఎస్‌లను మించి ఎవరూ నిర్వర్తించలేరని స్పష్టంచేశారు. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్‌సిక్స్ హామీలు సూపర్ సక్సెస్ అయ్యాయంటే అందుకు కారణం వారేనన్నారు. తపాలా సేవలకు ప్రత్యామ్నాయం లేదని తేల్చిచెప్పారు. గత ప్రభుత్వ పెద్దలు పోలవరం ప్రాజెక్టును గోదావరిలో కలిపేశారని.. కానీ తాము 2027 గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేసి జాతికి కానుకగా ఇస్తామన్నారు. 'దేవతల రాజధాని అమరావతిని శ్మశానమన్నారు. కానీ నేడది ప్రజా రాజధాని. దానిని పూర్తిచేసి రాష్ట్ర ప్రజలకు కానుకగా ఇస్తాం! కేంద్ర సహకారంతో విశాఖ స్టీల్‌ను లాభాల బాటలో పెట్టాం' అని తెలిపారు. జీడీఎస్ ఉద్యోగులకు ప్రత్యేక డ్రెస్‌కోడ్ ఇచ్చి, ప్రత్యేక గౌరవం కల్పించేందుకు సింధియా కృషి చేస్తున్నారని ప్రశంసించారు. 'ఎన్ని యంత్రాలు వచ్చినా, కృత్రిమ మేధ ఎంత వచ్చినా.. మానవీయ స్పర్శతో పనిచేయడం సమర్థులైన జీడీఎ?సలకే సాధ్యం. వారికి విద్యుత్ సైకిళ్లు ఇవ్వాలని సింధియా యోచించడం హర్షణీయం. ఏపీ నుంచే దానిని ప్రారంభించాలని.. రాష్ట్రంలోని 17 వేల మందికి విద్యుత్ సైకిళ్లు ఇవ్వాలని కోరుతున్నాను' అని తెలిపారు.

**పాత రోజులు గుర్తొస్తున్నాయి..**

'ఈ సభలో జీడీఎస్‌లను చూస్తుంటే పాత రోజులు గుర్తొస్తున్నాయి. మేం చదువుకునే రోజుల్లో పోస్టుమ్యాన్‌పైనే ఆధారపడేవాళ్లం.. ఎప్పుడు లెటర్ వస్తుందా.. మనీ ఆర్డర్ వస్తుందా అని ఎదురుచూసేవాళ్లం. ఇప్పుడు ప్రతిచేతిలో మొబైల్ సేవలు అందుబాటులో ఉన్నాయి. అయినా తపాలా శాఖకు ప్రత్యామ్నాయం లేదు' అని సీఎం చెప్పారు. రాష్ట్రంలో 9,100 పోస్టాఫీసుల్లో 17 వేల మంది జీడీఎస్‌లు సేవలు అందిస్తున్నారని తెలిపారు.

**యూత్ కాంగ్రెస్ తీరును ఖండించాలి**

'ప్రపంచం గర్వించదగ్గ స్థాయిలో ఢిల్లీలో ఏఐ సదస్సు జరిగింది. 80 దేశాలు పాల్గొన్నాయి. వ్యవసాయం, ఆరోగ్యం, పాడి పరిశ్రమరంగంలో మనం చేస్తున్న ఏఐ అన్వయంపై ఆ దేశాలు ఆశ్చర్యపోయాయి. అలాంటి కార్యక్రమం వద్ద దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేలా యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన చేయడం సరికాదు' అని చంద్రబాబు అన్నారు. అక్కడ అర్ధనగ్న ప్రదర్శనతో దేశం పరువు తీశారని ధ్వజమెత్తారు.

**భారత మాతకు జీడీఎస్‌లే గుండెకాయ: సింధియా**

'తెలుగు సినిమా పుష్పలో ఒక ఫేమస్ డైలాగ్ ఉంది.. అది.. 'తగ్గేదే లే!'.. ప్రకాశం నుంచి ఢిల్లీకైనా.. తెనాలి నుంచి ముంబైకైనా, ప్రపంచ దేశాలకైనా నెల్లూరు రొయ్యలు.. గుంటూరు కారం యూరప్, యూఎస్, పశ్చిమాసియాకైనా.. ఎక్కడి నుంచి ఎక్కడికైనా.. గ్రామీణ డాక్ సేవకులు తగ్గేదే లే! ఎండ, వర్షం, చలి, మంచు కొండలు, ఏ వాతావరణం అయినా, ఏ ప్రాంతమైనా కనిపించేది గ్రామీణ డాక్ సేవకులే!' అని సింధియా అన్నారు. విజనరీ లీడర్ చంద్రబాబుతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని చెప్పారు. 'జీడీఎస్‌లు భారత మాతకు గొప్ప ఆభరణాలు. వారితో నాకు 2007నుంచీ సంబంధబాంధవ్యాలు ఉన్నాయి. అప్పుడు కేంద్ర సహాయ మంత్రిగా ఉండి, పట్టుబట్టి వారికి గొడుగు, షూ, సైకిల్ అలవెన్సులు ఏర్పాటు చేశాం. కేంద్రీయ విద్యాలయాల్లో వారి పిల్లలకు ప్రవేశాలు కల్పించాం' అని చెప్పారు. టెక్నాలజీని పోస్టల్ సేవలకు జోడిస్తామని.. సేవలను మరింత మెరుగుపరుస్తూ 'ముందుకే వెళ్తాం' అని సింధియా మరో తెలుగు పంచ్ డైలాగ్ వదిలారు. పెమ్మసాని మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా 7 శాతం వృద్ధి రేటు ఉన్న సమయంలో ఏపీని దేశానికే ఆదర్శంగా నిలుపుతూ.. 14 శాతం వృద్ధి సాధించిన జీడీఎ?సలకు శుభాకాంక్షలు తెలిపారు.

**పోస్ట్‌మాస్టర్లకు సన్మానం**

తొలుత చిత్తూరు, కర్నూలు, విశాఖపట్నం, కడప డివిజన్, కర్నూలు రీజియన్‌ల నుంచి 10 మంది జీడీఎస్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లను సింధియా, చంద్రబాబు సన్మానించారు. వారికి జ్ఞాపికలు అందించారు. సింధియా ఉత్తమ సేవకులకు స్వయంగా కోట్లు తొడిగి, గుండీలుపెట్టి వారిని ఆప్యాయంగా పలకరించారు. కార్యక్రమంలో గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యేలు మొహమ్మద్ నసీర్, గల్లా మాధవి, బి.రామాంజనేయులు, చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

**సింధియా.. సింధియాను సందర్శించాలి: చంద్రబాబు**

సింధియా కుటుంబంతో తన అనుబంధం దశాబ్దాలుగా కొనసాగుతోందని చెప్పారు. 'రాజమాత వసుంధరరాజె సింధియాతో కలిసి పనిచేశాను. ఎన్టీఆర్ అంటే ఆమె ఎంతో అభిమానంగా ఉండేవారు. సింధియా తండ్రి మాధవరావు సింధియాతోనూ పనిచేశాను. వారిది రాజకుటుంబమైనా చాలా సాధారణ వ్యక్తిలా ఉండేవారు. వినయ సంపన్నుడు. సింధియా పూర్వీకులు వందేళ్లక్రితం షిప్ బిల్డింగ్ యూనిట్ నిర్మించిన సింధియా అనే తీర గ్రామం నేడు గాజువాకలో ఉంది. త్వరలోనే ఆ గ్రామాన్ని జ్యోతిరాదిత్య సందర్శించాలని కోరుకుంటున్నా' అని తెలిపారు. కేంద్రమంత్రి స్పందిస్తూ.. విశాఖలో ఆ ప్రదేశం ఇప్పటికీ సింధియాగా విరాజిల్లుతుండడం తమ అనుబంధానికి నిదర్శనమన్నారు.

# దేవ్‌జీ లొంగుబాటు!

**- మావోయిస్టు అగ్రనేతతో పాటు మల్లా రాజిరెడ్డి సహా 25 మంది కూడా.. - తెలంగాణ పోలీసులకు లొంగిపోయారు**
**- ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం వెల్లడి - నేడో, రేపో రాష్ట్ర పోలీసుల ప్రకటన - సీఎం రేవంత్ సమక్షంలో లొంగుబాటును చూపే అవకాశం**

**హైదరాబాద్/కోరుట్ల/మంథని,** ఫిబ్రవరి 22 (ఆంధ్రజ్యోతి): మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, కేంద్ర కమిటీ సభ్యుడు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. రాష్ట్ర కమిటీ సభ్యుడైన నర్సింహారెడ్డితో పాటు మొత్తం 25 మంది ప్రత్యేక ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ లొంగుబాటును రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి నిర్ధారించారు. దేవ్‌జీతో పాటు మరికొందరు మావోయిస్టులు తెలంగాణ పోలీసులకు లొంగిపోయారని ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం కూడా చెప్పారు. మావోయిస్టు పార్టీకి చెందిన కేంద్ర, రాష్ట్ర కమిటీల్లో తెలంగాణ వ్యక్తులు 15 మంది ఉన్నారని.. వారంతా లొంగిపోవాలని ఇటీవల రాష్ట్ర డీజీపీ శివధర్‌రెడ్డి సూచించారు. వాస్తవానికి మల్లోజుల లొంగుబాటు తర్వాత వరసగా వివిధ స్థాయుల్లో ఉన్న మావోయిస్టు క్యాడర్ లొంగుబాటుకు తెలంగాణను వేదికగా చేసుకున్నారు. ఇదే క్రమంలో గత కొన్నాళ్లుగా కరీంనగర్‌కు చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, రాజిరెడ్డిల లొంగుబాటుకు సానుకూల వాతావరణం కల్పించాలని ప్రజాసంఘాల నేతలు, మేధావులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇటీవల ఆపరేషన్ కర్రెగుట్టల పేరిట వేలాది సాయుధ బలగాలను రంగంలో దింపి కేంద్రం మరోసారి మావోయిస్టుల మీద తీవ్ర ఒత్తిడి తెచ్చింది. దీంతో ప్రాణహాని లేకుండా చూస్తే లొంగిపోవడానికి సిద్ధంగా ఉన్నామనే సంకేతాలు దేవ్‌జీ తదితరుల నుంచి వచ్చినట్లు తెలుస్తోంది. హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో పట్టుబడిన మావోయిస్టుల్లో దేవ్‌జీ అంగరక్షకులు నలుగురు ఉండడం అనుమానాలకు తావిచ్చింది. ఆయన కదలికల సమాచారం నిఘా వర్గాలకు ఎప్పటికప్పుడు అందుతుందనే అనుమానాలు దీంతో బలపడ్డాయి. కాగా, మావోయిస్టుల లొంగుబాటును సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో చూపాలని పోలీసు ఉన్నతాధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. దేవ్‌జీ లొంగుబాటుతో మావోయిస్టు పార్టీ శకం ముగిసినట్లేనని ప్రజా సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. మరోవైపు మావోయిస్టు పార్టీ అగ్రనేత గణపతి ఆచూకీ ఇంకా లభించలేదని సమాచారం. ఆయన విదేశాలకు వెళ్లిపోయారనే ప్రచారం జరుగుతోంది. జగిత్యాల జిల్లా కోరుట్లలోని అంబేద్కర్‌నగర్ కాలనీకి చెందిన తిప్పిరి వెంకట నర్సయ్య, గంగుబాయికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె. వారిలో తిరుపతి పెద్ద కుమారుడు. తిరుపతి ఇంటర్మీడియట్ వరకు కోరుట్లలో చదువుకున్నారు. కరీంనగర్‌లో డిగ్రీ చదువుతున్న సమయంలో 1984లో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. క్రమంగా మావోయిస్టు దళ నాయకుడిగా ఎదిగారు. దేవ్‌జీకి ఆయుధాల తయారీలో దిట్ట అనే పేరుంది. మావోయిస్టు మహిళా నాయకురాలు, నల్లగొండ జిల్లాకు చెందిన సృజనను అజ్ఞాతంలోఉన్నప్పుడే పెళ్లి చేసుకున్నారు. పోలీసు ఎన్‌కౌంటర్‌లో ఆమె మృతిచెందారు.

# నీటి హక్కులో రాజీలేదు

- గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చిస్తాం
- తెలంగాణ నీటి హక్కుల విషయంలో రాజీ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం
- దేవాదుల ఎత్తిపోతల పథకంపై స్థల పరిశీలన, సమగ్ర సమీక్ష -- రెండేళ్లలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి లక్ష్యం





**ములుగు, ఫిబ్రవరి 22**

: గోదావరి నదీ జలాల వినియోగం, వాటిపై తలెత్తిన వివాదాలు, ప్రాజెక్టుల నిర్మాణం వంటి అన్ని అంశాలపై శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో సమగ్రంగా ఒకరోజు చర్చ నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. గోదావరి, కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కులను ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడుతామని పునరుద్ఘాటించారు. నీటి హక్కుల విషయంలో అనవసర గందరగోళం సృష్టించవద్దని సూచించారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని జె.చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల పథకం పంప్ హౌస్‌ను ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించారు. ఇంజనీర్లతో మాట్లాడి ప్రాజెక్టు పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. దేవాదుల ఇంటేక్ పాయింట్ వద్ద మోటార్లను పరిశీలించిన అనంతరం మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయడానికి నిధుల సమీకరణపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలిపారు. నీటి వివాదాల విషయంలో మొదట రెండు రాష్ట్రాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వం, నదీ పరిపాలన బోర్డులు, ట్రిబ్యునళ్లు, సుప్రీంకోర్టు వరకు వెళ్లేందుకు సిద్ధమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నికర, మిగులు, వరద జలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకుంటామని తెలిపారు. గత పదేళ్లలో ప్రాజెక్టుల నిర్లక్ష్యం వల్ల నష్టపోయామని, ఇకపై అలాంటి పరిస్థితి రానివ్వబోమని అన్నారు. రాష్ట్రంపై అప్పుల భారం ఉన్నప్పటికీ వచ్చే రెండేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు చెందిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు తెలంగాణ ప్రజల ఆస్తి అని, వాటిని పునరుద్ధరించి ప్రజలకు ఉపయోగపడేలా చేస్తామని చెప్పారు. గోదావరి ప్రాజెక్టులను పూర్తి చేసి ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# వార్డుల్లో తిరగండి సమస్యలు తీర్చండి

- మంత్రి పొంగులేటి కౌన్సిలర్లకు గట్టి హెచ్చరిక - వారానికి ఐదు రోజులు ప్రజల్లో ఉండాలనే ఆదేశం
- ఏదులాపురాన్ని రాష్ట్రంలోనే రోల్ మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని స్పష్టం
- నూతన చైర్‌పర్సన్ అనిత బాధ్యతల స్వీకారం



**ఖమ్మం, ఫిబ్రవరి 22**

ఎన్నికల వరకే రాజకీయాలు పరిమితమని, గెలిచిన తర్వాత ప్రజాసేవే లక్ష్యంగా పని చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు స్పష్టం చేశారు. ఆదివారం పెద్దతండాలోని మున్సిపల్ కార్యాలయంలో ఏదులాపురం నూతన మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత బాధ్యతల స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి కౌన్సిలర్లకు కఠిన దిశానిర్దేశం చేశారు. ప్రతి కౌన్సిలర్ వారానికి ఐదు రోజులు, రోజుకు కనీసం రెండు గంటలు తమ వార్డుల్లో పర్యటించాలని ఆదేశించారు. కేవలం కుర్చీలకే పరిమితం కాకుండా ప్రజల మధ్య ఉండాలని సూచించారు. “ప్రతి పనికి నిధులు అవసరం లేదు. మీరు బాధ్యతగా తిరిగితేనే అధికారులు, సిబ్బంది పనితీరు మెరుగుపడుతుంది” అని వ్యాఖ్యానించారు.ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మంత్రి ప్రకటించారు. తాగునీటి సమస్యలు, మురికినీటి నిల్వ, నాలాల కబ్జాలు వంటి అంశాలపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదిహేను రోజుల్లో మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, అప్పటికి ప్రతి వార్డు సమస్యపై కౌన్సిలర్లు పూర్తి అవగాహనతో ఉండాలని హెచ్చరించారు. అనంతరం సత్యనారాయణపురంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడి గృహ ప్రవేశ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కుమ్మెర ఘటనపై తీన్మార్ మల్లన్న ఆగ్రహం

- బాధిత కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటింపు
- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు రాజీనామా చేయాలని డిమాండ్ - న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరిక







**నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 22**

: నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో కుమ్మెర మల్లన్న స్వామి జాతర సందర్భంగా రజక సోదరులపై జరిగిన దాడిలో ఓ పసికందు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అధికార పార్టీ నేతలు స్పందించకపోవడం, బాధిత కుటుంబానికి న్యాయం చేయడంలో విఫలమవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ప్రజల ముందుకు వచ్చి సమాధానం చెప్పాలని, అవసరమైతే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణ భద్రతను కాపాడలేని నాయకత్వానికి పదవుల్లో ఉండే హక్కు లేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన తీన్మార్ మల్లన్న, పార్టీ తరపున రూ.2 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఇది తక్షణ ఉపశమనం మాత్రమేనని, కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. చిన్నారి మృతితో ఏర్పడిన లోటు ఎప్పటికీ నిండదని, కానీ న్యాయం జరిగే వరకు పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. బాధితులతో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఆయన, నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు విధానంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ డీఎస్పీతో వాగ్వాదం చోటుచేసుకుంది. పోలీసుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ స్టేషన్ ముందు ధర్నా చేపట్టారు. అనంతరం కాలినడకన కుమ్మెర గ్రామానికి వెళ్లి చిన్నారి సమాధి వద్ద నివాళులు అర్పించారు. నిందితులు తాళాలు వేసి పరారైనట్లు పేర్కొంటూ, ఎక్కడ ఉన్నా చట్టం ముందు నిలబెట్టే వరకు వెనక్కి తగ్గబోమని హెచ్చరించారు. కులం పేరుతో జరుగుతున్న దాడులు ఆగాలని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రామచందర్ రావు అరెస్ట్ అప్రజాస్వామికం: ఈటెల రాజేందర్

- సంఘీభావం తెలపడం నేరమా? అని ప్రశ్న
- హౌస్ అరెస్టులపై తీవ్ర ఖండన
- ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తున్నారని ఆరోపణ



**హైదరాబాద్, ఫిబ్రవరి 22**

కామారెడ్డికి వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావును అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్య అని ఎంపీ ఈటెల రాజేందర్ మండిపడ్డారు. సొంత పార్టీ ఎమ్మెల్యేకు సంఘీభావం తెలపడానికి వెళ్లడమే నేరమా అని ప్రశ్నించారు. హౌస్ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో ఇలాంటి చర్యలతో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసిన పాలనను ప్రజలు ఎలా తిప్పికొట్టారో గుర్తుచేశారు. అదే విధానాలను ఇప్పుడు ప్రభుత్వం అనుసరిస్తోందని విమర్శించారు. అధికార పార్టీ నేతలు గుండాయిజానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ప్రభుత్వమే దాడులను ప్రోత్సహిస్తోందని అన్నారు. సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న బీజేపీ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులను హౌస్ అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజలు తగిన సమయంలో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రభుత్వం తన చర్యలపై పునరాలోచించాలని ఈటెల రాజేందర్ సూచించారు.

## జనసేనలో భారీ చేరికలు

- ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి పలువురు నాయకులు పార్టీ కండువాలు ధరింపు
- తెలంగాణ జనసేన ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ సమక్షంలో కార్యక్రమం
- పవన్ కళ్యాణ్ ఆశయాలతో ముందుకు సాగుతామని ప్రతిజ్ఞ



**హైదరాబాద్, ఫిబ్రవరి 22**

కూకట్‌పల్లి జనసేన పార్టీ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఘనంగా జనసేన పార్టీలో చేరారు. తెలంగాణ జనసేన పార్టీ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ చేతుల మీదుగా గుండెల విజయకుమార్, కె. శ్రీను, ఏ. మహేష్, సి. నరేష్, ఎం. శ్రీనివాస్, వై. లక్ష్మి, వై. మల్లేష్, గుండెల పావని, ఆర్. ఆండాలు, బి. బాలమ్మ తదితరులు పార్టీ కండువాలు ధరించి సభ్యత్వం స్వీకరించారు. ఈ సందర్భంగా చేరికల నేతలు మాట్లాడుతూ జనసేన అధినేత, ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం, పారదర్శక రాజకీయాల కోసం జనసేనతో కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు మండపాక కావ్య, యువ నాయకుడు యడమ రాజేష్, నగర స్థానిక సంస్థల తాత్కాలిక కమిటీ సభ్యుడు మహేష్, రత్న సాయి తదితరులు పాల్గొన్నారు. జనసైనికుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

## పట్టణాభివృద్ధికి కట్టుబడి పనిచేయాలి

- మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన సత్తుపల్లి, కల్లూరు ప్రజాప్రతినిధులు
- నూతన మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లకు అభినందనలు
- ఖమ్మం క్యాంపు కార్యాలయంలో భేటీ

**ఖమ్మం, ఫిబ్రవరి 22**



నూతనంగా ఎన్నికైన సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆదివారం ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. ప్రజలు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని, పట్టణాల అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకోవాలని మంత్రి సూచించారు. మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యలను సమయానికి పరిష్కరించి విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు.ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే పట్టణాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని మంత్రి తెలిపారు. ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాలను సమర్థంగా అమలు చేసి ప్రజలకు చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌తో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ఆకాశానికి కలల నిచ్చెన

కెరీర్ ఆరంభం నుంచి వైవిధ్యమైన కథల్ని ఎంచుకుంటూ ప్రేక్షకుల్ని అలరిస్తుంటారు మలయాళ అగ్ర హీరో దుల్కర్ సల్మాన్. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న మరో వినూత్న కథా చిత్రం 'ఆకాశంలో ఒక తార'. పవన్? సాధినేని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్, స్వప్న సినిమాస్ సమర్పిస్తున్నాయి. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, టీజర్ సినిమాపై ఆసక్తిని పెంచాయి. ఈ చిత్రం ద్వారా సాత్విక వీరవల్లి కథానాయికగా పరిచయమవుతున్నది. సోమవారం ఆమె ఫస్ట్?లుక్‌తో పాటు క్యారెక్టర్ టీజర్?ను విడుదల చేశారు. ఓ పల్లెటూరి అమ్మాయి ఆకాంక్షలకు అద్దం పట్టే కథ ఇదని టీజర్?ను చూస్తే అర్థమవుతున్నది. 'రోడ్డు కూడా సరిగ్గా లేని ఈ ఊరు నుంచి ఆకాశానికి నిచ్చెన వేశావా? ఈ ఊరు పొలిమేర దాటి చూపించు చూద్దాం..' అంటూ కథానాయికను సవాలు చేస్తూ ఓ వ్యక్తి చెప్పిన డైలాగ్ కథ తాలూకు భావోద్వేగాలను ఆవిష్కరించేలా ఉంది. జీవీ ప్రకాష్ కుమార్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ఆకట్టుకుంది. ఇప్పటివరకు 30శాతం చిత్రీకరణ పూర్తయిందని, వేసవిలో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేస్తామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి రచన: గంగరాజు గుణ్ణం, నిర్మాతలు: సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం, దర్శకత్వం: పవన్ సాధినేని.



# వాళ్లను విడిచి ఉండలేకపోయా!

శ్రీలీల అనగానే డాక్టర్.. యాక్టర్.. డ్యాన్సర్ అని మాత్రమే చాలామంది అనుకుంటారు. కానీ తనలో గొప్ప మానవతామూర్తి దాగున్నదని చాలామందికి తెలియదు. 24ఏండ్ల ప్రాయంలోనే ముగ్గురు పిల్లలను దత్తత తీసుకుని సాటి తారలకు ఆదర్శంగా నిలిచింది శ్రీలీల. తెరపై స్టార్ హీరోయిన్‌గా అలరిస్తూనే, తెర వెనుక బాధ్యతగల పౌరురాలిగా ప్రత్యేకతను చాటుకుంటున్న శ్రీలీల.. ఇటీవల తన దత్తత విషయంపై మాట్లాడింది. 'అమ్మతనంలోని మాధుర్యాన్ని అమ్మను కాకుండానే అనుభవించడం గమ్మత్తుగా ఉంది. 2019లో 'కిస్' అనే కన్నడ సినిమా చేశాను. ఆ సినిమా షూటింగ్ ఒక ఆశ్రమంలో జరిగింది. ఆ టైమ్‌లో ఆ పిల్లలతో ఏర్పడిన అనుబంధమే దత్తతకు దారి తీసింది. ఎందుకో తెలియదు షూటింగ్ తర్వాత ఆ పిల్లల్ని విడిచి వెళ్లలేకపోయాను. వారి జ్ఞాపకాలు కొన్ని రోజులు వెంటాడాయి.

# ఆజాద్ హింద్ ఫౌజ్ నేపథ్యంలో..

ప్రస్తుతం ప్రభాస్ అభిమానుల దృష్టి అంతా 'ఫౌజీ' మీదే. హను రాఘవపూడి



దర్శకత్వంలో రూపొందుతున్న ఈ పీరియాడిక్? వార్? డ్రామా ఈ ఏడాదే విడుదల కానుంది. అయితే.. రిలీజ్? డేట్? మీద ఇప్పటివరకూ క్లారిటీ లేదు. తాజా సమాచారం ప్రకారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 26న ఈ సినిమా గ్లింప్స్?ని విడుదల చేయనున్నారని తెలిసింది. ఆ రోజే విడుదల తేదీపై కూడా క్లారిటీ వచ్చే అవకాశం ఉందని వినికిడి. మరో విషయం ఏంటంటే.. ఈ సినిమా రెండు భాగాలుగా రూపొందుతున్నదట. తొలి భాగానికి ప్రీక్వెల్‌గా రెండో భాగం ఉంటుందని తెలిసింది. అభిమానుల్ని ఈ సినిమా కచ్చితంగా నిరాశపరచదని, ప్రభాస్? కెరీర్?లోనే 'ఫౌజీ' ఓ మెమొరబుల్ మూవీగా నిలుస్తుందని ఇన్?సైడ్? టాక్?. ఆజాద్? హింద్? ఫౌజ్? నేపథ్యంలో సాగే ఈ సినిమాలో ప్రభాస్?కు జోడీగా ఇమాన్వి నటిస్తున్నారు. అనుపమ్?ఖేర్?, మిథున్? చక్రవర్తి కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: విశాల్? చంద్రశేఖర్?, నిర్మాతలు: నవీన్? యర్నేని, వై.రవిశంకర్?, భూషణ్?కుమార్?, నిర్మాణం: మైత్రీమూవీమేకర్స్?.

# ఎప్పటికైనా నిజం తెలుస్తుంది!

ప్రేక్షకులకు వినోదాన్ని అందించడమే కథానాయికగా తన లక్ష్యమని, భాషాపరమైన హద్దులు లేకుండా వైవిధ్యమైన చిత్రాలను ఎంచుకుంటున్నానని చెప్పింది అగ్ర కథానాయిక రష్మిక మందన్న. గతేడాది ఈ భామ ఖాతాలో ఛావా, థామా, ది గర్ల్?ఫ్రెండ్? వంటి భారీ విజయాలున్నాయి. ఈ నేపథ్యంలో రెట్టించిన ఉత్సాహంతో కొత్త సినిమాలపై దృష్టిపెడుతున్నది. తాజాగా అభిమానులతో జరిపిన చిట్?చాట్?లో కెరీర్?కు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది రష్మిక మందన్న. 'ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా ప్రేమకథలతో పాటు కమర్షియల్? చిత్రాలు, లేడీ ఓరియెంటెడ్? సబ్జెక్ట్స్?.. ఇలా సినిమాల ఎంపికలో వైవిధ్యాన్ని ప్రదర్శిస్తున్నా' అని ఆమె చెప్పింది. సోషల్?మీడియా ట్రోల్స్? గురించి స్పందిస్తూ 'సినీ సెలబ్రిటీలపై నెగెటివ్? న్యూస్? రావడం సాధారణమే. అలాంటి వార్తల ద్వారా ఎంతో మంది ఉపాధి పొందుతున్నారు. వాళ్లు కూడా బతకాలని వదిలేస్తా. అయితే ఎన్ని దుష్ప్రచారాలు చేసినా, ఏదో ఒకరోజు మాత్రం నిజం తెలుస్తుందని నా నమ్మకం. అందుకే ఒకప్పుడు రూమర్స్? విన్నప్పుడే బాధగా అనిపించేది. కానీ ఇప్పుడు వాటిని ఎలా కౌంటర్? చేయాలో తెలుసుకున్నా' అని వివరించింది రష్మిక మందన్న. ప్రస్తుతం ఆమె తెలుగులో 'మైసా', హిందీలో 'కాక్? టెయిల్?-2' చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

